
గ్లోబల్ హాస్పటల్స్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక
కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన శృంగార కథ

# మధురం

మోహన రెడ్డి



పండు వెన్నెల.

డాబా మీద లేత గులాబిరంగు దుప్పటిపై పడుకున్న పినాకపాణి నవమన్మథుడిలా ఉన్నాడు. ఓ కొత్త అనుభవం కోసం తహతహలాడుతూ ఆమెకోసం ఎదురు చూస్తున్నాడతను.

నిరీక్షణ ఫలించింది.

అటూ ఇటూ చూస్తూ తడబడుతున్న అడుగులతో ఆమె నెమ్మదిగా వచ్చి అతనికి చేరువగా పడుకుంది.

తలలో మల్లెలతో, హాయిని గొలిపే కాటన్ చీర కట్టుకుని ముగ్ధమనోహరంగా కనిపిస్తోందామె.

మల్లెల వాసన అతనిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆమె ఎడమ భుజం మీద ఉన్న చీర కొంగును పక్కకు తీశాడు. మరు నిమిషంలో ఆమె భుజాలపై అతని భుజాలు తాకాయి.

ఆమె మెడ వంపులో తమకంగా ముద్దు పెట్టుకుంటూ బ్లౌజు హుక్స్ మీద చేతులు వేశాడు.

అతన్ని వారించడానికి పైకి లేచిన ఆమె చేతులు సంశయంగా ఆగిపోయాయి.

నిశ్శబ్దంగా కళ్లు మూసుకుందామె.

రెండు నిమిషాలు గడిచాయి.

వెన్నెల్లో శిరస్సు నుండి పాదాలవరకు ఆమె పరిపూర్ణ సౌందర్యాన్ని సంభ్రమంగా చూస్తున్నాడతను. ప్రాణమున్న స్వర్ణ ప్రతిమలా ఉందామె. పచ్చని పసిమి రంగులో ఉన్న ఆమె శరీరం వెన్నెల వెలుగులో మెరుస్తోంది.

తమకంగా ఆమె నుదుటిమీద చుంబించాడు.

అతని ముఖం ఆమె కంఠం కిందికి చేరుకుంది. బిగువైన ఆమె వక్షోజాల మధ్య ఇష్టంగా తల ఆనించాడు.

చిరుగాలి అతని శరీరాన్ని ముద్దాడుతోంటే అతను ఆమె మేనిపై పెదవులతో స్పృశిస్తూ మధురంగా ముద్దులు పెడుతున్నాడు.

ఆ వెన్నెల రాత్రిలో అతను నిజంగా మన్మథుడయ్యాడు.

పదిహేను నిమిషాలు గడిచాయి.

పండు వెన్నెల అతనికి ఆహ్లాదకరంగా ఉంటే ఆమెకు మాత్రం బాధగా, భయంగా, ఇబ్బందిగా ఉంది. కాని తనలోని భావాలను వ్యక్తం చేయకుండా మౌనంగా ఉండిపోయింది.

ఉద్రేకం తారాస్థాయికి చేరి, అద్భుతమైన భావనతో ఆమెలోకి మరింతగా ఒదిగిపోయి కలిసిపోయాడు.

వింత అనుభూతితో శరీరమంతా హాయిగా ఉందతనికి. సంతోషంగా మెరుస్తున్నాయి అతని కళ్లు.

కోరిక తీరి ఆమె పక్కన పడుకుని తృప్తిగా కళ్లు మూసుకున్నాడు.

ఆమె కనుదోయి నుండి వెచ్చని కన్నీరు కారుతోంది. తన వక్షంపైన ఉన్న అతని చేతిని నెమ్మదిగా పక్కకు తీసింది.

పక్కనపడి ఉన్న చీర తీసి మేనిపై కప్పుకుంది. తల కొద్దిగా పక్కకు తిప్పి అతనివైపు చూసింది.

ఆదమరిచి నిద్రపోతున్నాడతను.

కళ్లు తుడుచుకుని అతని దుస్తులు సరిచేసింది.

తన వస్త్రాలు చుట్టబెట్టుకుని లేచి వడివడిగా కిందికి వెళ్లిపోయింది.

***

రెండురోజుల తర్వాత-


ఉదయం తొమ్మిదిన్నర గంటలు.

నైట్ షిఫ్ట్‌లో డ్యూటీచేసి ఇంటికి వచ్చి తెల్లవారు ఝామున నాలుగు గంటలకు పడుకున్న పినాకపాణి నిద్ర లేచాడు.

బ్యాంక్‌కు వెళ్లడానికి రెడీ అవుతోంది శోభ.

నుదుట బొట్టు పెట్టుకుని వెనుదిరిగి అతనివైపు చూసి నవ్వింది.

"డైనింగ్ టేబిల్ మీద అన్నీ సిద్ధంగా ఉంచాను. స్నానం చేసి టిఫిన్ చేయండి."



తలూపాడు అలాగే అన్నట్లుగా.

హేండ్ బ్యాగ్ తీసుకుని తలుపులు దగ్గరగా వేసి బయటకు నడిచింది.

స్నానం చేసి వచ్చి హాట్ బాక్స్ మూత తీశాడు.

వేడిగా ఉన్న ఇడ్లీలో కొబ్బరి పచ్చడి వేసుకుని తిన్నాడు. ఫ్లాస్క్‌లో పొగలు గక్కుతూ ఉన్న కాఫీ తాగాడు.

మధ్యాహ్నం భోజనానికి కూడా అన్నీ టేబిల్ మీద అమర్చి వెళ్లిందామె.

కుర్చీలోనుండి లేవబోతుండగా డైనింగ్ టేబిల్ మీద కవర్ కనిపించింది.

ఆశ్చర్యంగా తీసి చూశాడు.

ప్రియమైన మీకు,

మన పెళ్లి జరిగి ఈరోజుకు ఏడాది మీద రెండు రోజులు గడిచాయి. అంటే 367 రోజులు. కట్టుకున్న భర్తను ఏ విషయంలోనూ కష్టపెట్టకూడదని, ఎల్లప్పుడూ సంతోషంగా ఉంచాలని కోరుకునే మనస్తత్వం నాది.

మీ ఆకలిని గుర్తించి అన్నీ మీకు ఎలా అమర్చి పెడుతున్నానో, పడకమీద మీ కోరికలు తీర్చడంలో కూడా అలాగే సహకరించాను. ఎందుకో చెప్పనా?

జీవితంలో నానుండి మీరు, మీనుండి నేను మాత్రమే పొందగలిగే ఆనందం అది. అందుకే మీ ఆనందానికి నేను ఏనాడూ అడ్డు చెప్పలేదు. గత ఏడాది కాలంగా పడక మీద మీరు ఎంత అల్లరిచేసినా, సంతోషంగా, హాయిగా భరిస్తూ నేను కూడా మీతోపాటు ఆనందం పొందుతూ వచ్చాను.

పగలంతా పనులతో అలసిపోయిన భార్యాభర్తలు రాత్రిపూట ఒకరి స్పర్శలో మరొకరు సేద తీరుతూ అద్భుతమైన అనుభూతి పొందడం ఒక మధురమైన వరం అని నేను భావిస్తాను. ఈ సంవత్సర కాలంగా అదే భావనతో, మీ స్పర్శలో తాదాత్మ్యం పొందాను.

ఎక్కడో చదివాను.

శివుడు, శక్తుల సంగమంలో ఇరువురు ఒకరినొకరు ఆరాధిస్తారు. తమ సర్వస్వాన్ని సమర్పించుకుంటారు. భాగస్వామిలోని దైవాన్ని అభినందించడం, గౌరవించడం దివ్య ఐక్యతకు దారి తీస్తుంది. ఇది లైంగిక బంధాన్ని పవిత్రం చేస్తుంది. భాగస్వామితో ఉన్నప్పుడు దైవంతో పాటుగా ఉన్నట్టు భావించడం లైంగిక శక్తిని తేజస్సుగా, మేధస్సుగా, ఓజస్సుగా అమృతమయం చేస్తుంది.



## బాలీవుడ్డంటే మక్కువే!

ఇరాన్‌లో పుట్టి, నార్వేలో పెరిగిన నిగార్ ఖాన్‌కు, ఇంటర్నేషనల్ బిజినెస్‌లో మాస్టర్స్ డిగ్రీ వుంది. అయినా బాలీవుడ్ నటి కావటం తన జీవితాశయం అంటూంది. ముంబయి కొచ్చి 'చఢ్‌తీ జవానీ మేరీ' వీడియో ఆల్బమ్ చేసింది. సంజయ్ దత్త సరసన 'రుద్రాక్ష', అక్బర్ ఖాన్ 'తాజ్ మహల్‌'లో కామెడీ పాత్ర చేసింది. విడుదలయ్యాక తన కెరీర్‌గ్రాఫ్ క్రమంగా పుంజుకుంటుం దంటున్నది నిగార్.

ఈ మాటలు బావున్నాయి కదూ!

ఈ లెటరు ఎందుకు రాస్తున్నానో కారణం చెబుతాను.

మొన్న మనం మొదటి పెళ్లిరోజున ఇద్దరం ఆఫీసుకు సెలవు పెట్టాము. ఉదయం పూట గుడికి వెళ్లాము. సరదాగా రోజంతా ఆడుతూ పాడుతూ కాలం గడిపాము.

కాని మీరు నన్ను ఓ రోజు రాత్రి కోరకూడని కోరిక ఒకటి కోరారు.

డాబా మీద పండు వెన్నెలలో ఆ రాత్రి గడుపుదామన్నారు. వెన్నెలలో నా సౌందర్యాన్ని తనివితీరా చూడాలని ముచ్చటపడ్డారు.

పురుషుడిగా, భర్తగా మీ వైపునుండి ఆలోచించి సరదాపడ్డారు కాని నావైపు నుండి ఆలోచించలేకపోయారు. అర్థం చేసుకోలేకపోయారు. మీ భార్యగా ఇందుకు నేను సిగ్గు పడుతున్నాను, కుమిలిపోతున్నాను.

ఆ రోజు రాత్రి పక్క పోర్షన్‌లో ఉండే భార్యాభర్తలు ఏ చల్లగాలో పీల్చుకోడానికి డాబా మీదికి వచ్చి మనల్ని చూస్తే ఎంత ఇబ్బందిగా ఉండేదో ఆలోచించండి. పక్క బిల్డింగ్‌లో వాళ్లు కాని, ఎదురింటి వాళ్లుకానీ ఆ సమయంలో మేడమీద కాస్సేపు గడపడానికి వచ్చి వెన్నెల్లో ఏకమై ఉన్న మనల్ని చూస్తే వారు మనల్ని చూశారన్న ఫీలింగ్ మనకు ఎంత బాధ కలిగిస్తుందో మీరు అర్థం చేసుకోలేకపోయారు. మన అదృష్టం బావుండి ఆ సమయంలో మనల్ని ఎవరూ చూడలేదనుకుంటున్నాను.

వెన్నెలలో సంగమించడానికి మనం అడవిలో ఏకాంతంగా లేము కదా! జనారణ్యంలో ఉన్నాం.

ఏ స్త్రీ అయినా పడక గదిలో నాలుగు గోడల మధ్య ఏకాంతంలో భర్తకు తన సౌందర్యాన్ని సంపూర్ణంగా సమర్పించుకోగలదు. తనువులు కలిసే ఆ మధురమైన సమయంలో కిటికీ పై రెక్క కొంచెం తీసి ఉంటే బిడియంగా అనిపించి అది కూడా వేస్తుంది.

అలాంటిది పండు వెన్నెలలో మీరు నా సౌందర్యాన్ని పరిపూర్ణంగా చూడాలని తహతహలాడారు. మీ కోరిక తగదని సున్నితంగా నచ్చజెప్పటానికి ప్రయత్నించాను. పెళ్లి రోజున ఇంత చిన్నకోరిక తీర్చలేవా అని అడిగారు. మీరు నన్నడిగింది చిన్న కోరికా కాదు. చాలా పెద్ద కోరిక. తీర్చకూడని కోరిక కోరారు.

ఏ మాత్రం ఇష్టం లేకపోయినా, మనసులో ఎన్నెన్నో భయాలు, ఆందోళనలు ఉన్నా పెళ్లిరోజున మిమ్మల్ని నొప్పించడం ఇష్టం లేక డాబా మీద పండు వెన్నెలలో మీ కోరిక తీర్చాను.

ఒక రచయిత అంటాడు 'నీ భర్తను లేక భార్యను నీ ఇచ్ఛకు అనుగుణంగా వ్యవహరించమని నిర్భంధించడం వివాహాన్ని వ్యభిచారంగా మార్చడమవుతుంది' అని. మొన్నరాత్రి, మీకు నాకు మధ్య జరిగింది అదే! ఇలా అంటున్నందుకు బాధగా ఉంది కదూ!

శృంగార కథల పోటీలో నా కథ 'మధురం' ద్వితీయ బహుమతి పొందినందుకు నాకు అమితమైన సంతోషాన్ని కలిగించింది. నేను అప్పుడప్పుడు మాత్రమే కథలు రాస్తుంటాను. ఎమ్.కాం, ఎమ్.ఏ. చేశాను. బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాను. నేను అమితంగా ఇష్టపడేది అమ్మను. ఆత్మసంతృప్తితో ఆనందంగా జీవించడమే నా ఆశయం

ఇంకెప్పుడూ నన్ను ఇలాంటి కోరికలు కోరవద్దని ప్రాధేయపడుతున్నాను. అర్థం చేసుకుంటారని ఆశిస్తూ.

ప్రేమతో శోభ.

ఉత్తరం చదవడం ముగించి బాధగా కళ్లు మూసుకున్నాడు పినాకపాణి.

తాను ఆమె మనసు ఎందుకు అర్థం చేసుకోలేకపోయాడు? వెన్నెల్లో క్రీడించాలన్న తనను వారించడానికి ఆమె ఎందుకు ప్రయత్నించిందో ఇప్పుడు అర్థమైంది.

మరోసారి ఉత్తరం చదివాడు. అతని కళ్లలో నీళ్లు నిలిచాయి.

తన పట్ల ఆమె ఎంత బాధ్యతగా, ఇష్టంగా ప్రవర్తిస్తుంది?! తాను డే డ్యూటీలో ఆఫీసుకు వెళుతున్నపుడు అన్నీ వేళకు అమర్చి బ్యాగ్‌లో సిద్ధంగా ఉంచుతోంది. నైట్ షిఫ్ట్‌లో పనిచేసి వచ్చి పగటిపూట ఇంటి దగ్గర ఉన్నప్పుడు కూడా అన్నీ టేబిల్‌మీద అమర్చిపెట్టి బ్యాంక్‌కు వెళుతుంది కాని ఏనాడూ లోటు చేయలేదు.

తెల్లవారు ఝామున నిద్రలేచింది మొదలు రాత్రివరకు ఏదో ఒక పని చేస్తూనే ఉంటుంది. ఇంటి పనుల్లో సాయం చేయమని తనను ఎన్నడూ అడగదు.

ఈ ఏడాది కాలంగా తనామెకు ఏం చేశాడు? ఇంటిని ఒక హోటల్‌గా భావించి వాడుకున్నాడు. వేళకు వేడిగా ఆమె అమర్చి పెట్టినవి తినడం, తీరిక వేళల్లో ఆమెతో అమర సుఖాలు పొందడం తప్ప తానేమీ చేయలేదు. ఆమె మనసులోని భావాలను, అనుభూతులను లెక్క చేయకుండా, భార్య విలువ తెలుసుకోకుండా బిహేవ్ చేశాడు.

ఇంట్లో కలియ చూశాడు.

ఎక్కడి వస్తువు అక్కడ పొందికగా సర్ది ఉండి ఇల్లంతా నీట్‌గా, ప్రశాంతంగా కనిపిస్తోంది.

ఎందుకంటారు ఉద్యోగం చేసే స్త్రీలు భర్త అవసరాలు పట్టించుకోరని.

ఎవరన్నారు? ఉద్యోగినులు తమ ఇంటిని మునిసిపాలిటీ డస్ట్‌బిన్‌లా ఉంచుతారని.

వివేకం మేల్కొని మొదటిసారిగా తన భార్య గురించి ఉన్నతంగా ఆలోచించిన అతనికి సంతోషంగా అనిపిస్తోంది ఆమె విలువను గ్రహించడం వల్ల సిగ్గుగా ఉంది తన బాధ్యతా రాహిత్యానికి, పశుప్రవర్తనకు, వింత కోరికలకు.

ఇక నుండి బాధ్యత గల భర్తగా ప్రవర్తించాలి, బాధ్యతగల తండ్రిగా... ఆ ఊహ అతనిలో తీయని అనుభూతిని నింపింది.

టైమ్ చూశాడు. పదకొండు కావస్తోంది.

లేచి చకచకా డ్రస్ చేసుకుని ఇంటికి తాళం వేసి స్కూటర్ తీశాడు.

బ్యాంక్‌లో క్యాష్ కౌంటర్‌లో బిజీగా ఉంది శోభ. కమర్షియల్ ఏరియాలో ఉండడంవల్ల బ్యాంక్‌లో పని వత్తిడి ఎక్కువగా ఉంటుంది.

ఆమె కొంచెం ఖాళీగా కనిపిస్తే వెళ్లి 'సారీ' చెప్పాలి అనుకుంటూ విశాలమైన బ్యాంకింగ్ హాల్‌లో సోఫాలో కష్టమర్ల మధ్య కూర్చున్నాడు.

చిరునవ్వుతో ఖాతాదారుల నుండి డబ్బు అందుకుని చకచకా లెక్కపెడుతోందామె.

తమ పెళ్లయిన ఈ ఏడాది కాలంలోను ఆమె చిరాకు పడడం, కోపంగా మాట్లాడడం, గట్టిగా అరవడం తాను ఎన్నడూ చూడలేదు. ఇంటా, బయటా ఎప్పుడూ ఆమె మోము చిరునవ్వుతో కళకళలాడుతూ ఉంటుంది.


కిడ్నీ ఎలర్ట్!

ఆరోగ్యవంతమైన మూత్రపిండాలు (కిడ్నీలు) మీకు ఎంతో అవసరం!

కిడ్నీ పాడైపోవడానికి కారణాలు?
- షుగర్ వ్యాధి (డయాబిటీస్)
- అధిక రక్తపోటు
- వ్యాధికారక క్రిములు (ఇన్‌ఫెక్షన్స్)
- కిడ్నీలో రాళ్లు

ఇది ఎంత ప్రమాదకరం?
- సరిచేయలేనంతగా కిడ్నీ వైఫల్యం
- డయాలిసిస్/ కిడ్నీ మార్పిడి అవసరం
- చికిత్స పొందకపోతే కోమా/ మరణం

వీటిని అరికట్టేందుకు మార్గాలు ఏమిటి?
- డయాబిటీస్, రక్తపోటు అదుపు చేసుకోవడం
- ఆహారంలో మార్పులు
- నెఫ్రాలజిస్టు/ యూరాలజిస్టును సంప్రదించడం




అయితే! తక్షణమే నెఫ్రాలజిస్టు/యూరాలజిస్టును సంప్రదించండి!

ఎన్నో ప్రత్యేకతలు కలిగినది గ్లోబల్ హాస్పిటల్
- అత్యున్నత శిక్షణ పొందిన నెఫ్రాలజిస్టులు/ యూరాలజిస్టులు
- హిమో డయాలిసిస్ మరియు సి.ఏ.పి.డి. సౌకర్యాలు
- కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు అనువైన సదుపాయాలు
- టి.యు.ఆర్.పి, పి.సి.ఎన్.ఎల్, యు.ఆర్.ఎస్.ఎల్ లాంటి అన్ని రకాల యూరాలజీ శస్త్రచికిత్సలు చేసే సదుపాయం అందుబాటు

కిడ్నీ చెకప్‌లో చేసే పరీక్షలు
- యూరియా, క్రియాటినిన్, బ్లడ్ షుగర్ పరీక్షలు
- సీరం ఎలక్ట్రోలైట్స్, పూర్తి రక్త పరీక్ష (సిబిపి)
- మూత్ర పరీక్ష (మైక్రోస్కోపిక్)
- అబ్డోమినల్ అల్ట్రాసౌండ్
- నెఫ్రాలజిస్టు/యూరాలజిస్టుతో సంప్రదింపులు

EMERGENCY 24 Hrs SERVICE

గ్లోబల్ హాస్పిటల్స్

కిడ్నీచెకప్ రూ. 975 లకే

అవయవాల సంరక్షణ, అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలో నూతన శకారంభం

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, లివర్ డిసీజస్, రీనల్ డిసీజస్, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, ఆంకాలజీ, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్

లకడీకాపూల్, హైదరాబాద్ - 500 004. ఫోన్: 040 - 3244444 (10 లైన్లు) వెబ్‌సైట్ www.theglobalhospital.com

TIME & SPACE

ఆమె సౌందర్యం చూపరులకు చిత్తశాంతిని కలిగిస్తుంది కాని చిత్త భ్రమను, వికారాన్ని కలిగించదు. పొందికగా చీరకట్టుకుని, ఎక్కువ అలంకారాలు లేకుండా, సహజమైన అందంతో ఉన్న శోభను చూస్తూ కూర్చుండిపోయాడు పినాకపాణి.

పక్క కౌంటర్‌లోని క్యాషియర్ తమ ఎదురుగా కూర్చున్న పినాకపాణిని గమనించాడు.

"మేడమ్! మీ హజ్బెండ్ వచ్చారు" శోభతో చెప్పాడు.

అప్పుడు చూసిందామె భర్తవైపు. వచ్చి ఎంతసేపయిందో తెలియదు. కళ్లనిండా బాధను నింపుకుని చూస్తున్నాడు. ఆ బాధ ఎలాంటిదో కేవలం తనకు మాత్రమే తెలుసు.

చేతిలో ఉన్న క్యాష్ కౌంట్ చేసి రిసీట్ వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేసింది.

"మీ కౌంటర్ వర్క్ కొద్దిసేపు నేను అటెండ్ అవుతాను. మీరు వెళ్లి రండి" చెప్పాడు పక్కసీటు సహోద్యోగి ఆమెతో.

విండో క్లోజ్ చేసి క్యాష్ కౌంటర్ డోర్ లాక్ చేసి వచ్చి పినాకపాణి పక్కన సోఫాలో కూర్చుంది నిశ్శబ్దంగా.

ఏమీ మాట్లాడలేదతను. గొంతు పెగల్లేదు మాట్లాడడానికి.

"సారీ" జేబులో నుండి పెన్ను తీసి తన ఎడమ అరచేతిలో రాసి తలెత్తి ఆమెవైపు చూశాడు.

ఫర్వాలేదన్నట్టు నవ్వింది.

క్యాష్ కౌంటర్ ముందు రద్దీ పెరగడం గ్రహించాడతను.

"సాయంత్రం నేను వచ్చి పికప్ చేసుకుంటాను" ఆమెతో చెప్పి లేచి నిలబడ్డాడు.

"అలాగే" ఆమె మోములో అదే చిరునవ్వు.

వడివడిగా సీటువైపు నడిచింది.

మరునిమిషంలో ఆమె తన విధి నిర్వహణలో నిమగ్నమైంది.


భార్యవైపు తృప్తిగా చూసి వెనుదిరిగాడు పినాకపాణి.

సాయంత్రం ఐదూ పదికి పినాకపాణి వెళ్లేటప్పటికి బ్యాంక్ బయట నిలబడి అతనికోసం ఎదురు చూస్తోందామె.

పది నిమిషాల్లో ఇంటికి చేరుకున్నారు.

స్నానం చేశాక ఫ్రెష్‌గా అనిపించింది శోభకు.

"టీ తాగుతారా?"



## సెలీనకు ఫిరోజ్ ప్రశంస

తన పుత్రరత్నం ఫర్దీన్‌తో 'జానశీ' తీస్తున్నాడు దర్శకుడు ఫిరోజ్ ఖాన్. హీరోయిన్ సెలీనాజైట్లీ. "ఈ చిత్రంలో నేనో ఆప్షన్ పాత్ర చేస్తున్నాను. ఫర్దీన్, మోటార్ సైకిల్ రేసర్. అతనికి తెలియకుండానే అతన్ని గాఢంగా ప్రేమించే పాత్ర సెలీనది. "సెలీన ఐశ్వర్యారాయ్. జీనత్‌అమన్ల కాంబినేషన్. నాకామె చాలా ఇష్టం. అమాయకవదనంతో. గ్రేట్ బాడీతో వుంటుంది" అంటున్నాడు ఫిరోజ్ ఖాన్. భారతచలనచిత్రపరిశ్రమలో మోటార్ సైకిళ్ల రేస్ తొట్టతొలిసారిగా 'జానశీ'లో కనిపిస్తుంది మరి!

"ఊఁ"

వంటగదిలో టీ తయారుచేస్తున్న శోభను వెనుకనుండి వచ్చి సున్నితంగా హత్తుకున్నాడు.

"ఉదయం నుండి ఎంత బాధగా, గిల్టీగా ఉందో తెలుసా?"

"నిజంగా" తల పక్కకు తిప్పి నవ్వింది.

"నిజంగా" అన్నాడు.

యాలకుల సువాసనతో ఉన్న టీ కప్పు ఆమె చేతుల్లో నుండి అందుకున్నాడు.

హాల్‌లో కింద కూర్చుని ఉంది శోభ. బ్యాంక్ నుండి వచ్చాక అలా కింద కూర్చుంటే ఆమెకు హాయిగా, రిలాక్స్‌డ్‌గా ఉంటుంది.

ఆమె ఒడిలో తలపెట్టుకుని పడుకున్నాడు. అతని మనసు ప్రశాంతంగా, హాయిగా ఉంది.

ఆమె చీర కుచ్చిళ్లులో తలదాచుకున్నాడతను పసిపిల్లాడిలా. భర్త జుట్టు సరిచేసింది. ఆ స్పర్శలో లాలిత్యం ఉంది. తప్పు చేసిన బిడ్డ తన పొరపాటు తెలుసుకుని పశ్చాత్తాప పడుతుంటే ఊరడించే తల్లిలా కనిపించిందామె. ఆమె మృదువైన చేతులు అతని చెంపలపై సున్నితంగా కదులుతున్నాయి.

"నేను చెడ్డవాడిని కాదు. మరొకరిని బాధ పెట్టేవాడిని కాదు. కానీ ఒకే ఒక ఫీలింగ్. అది పురుషాహంకారంతో కూడిన భావన కావచ్చు బహుశా. అందుకే నీ విలువ తెలుసుకోకుండా, వ్యక్తిత్వాన్ని గౌరవించకుండా ప్రవర్తించాను. ఇకనుండి కోరకూడని కోరికలు కోరి నిన్ను బాధ పెట్టను. నీ అభిప్రాయాలను, మాటలను గౌరవిస్తాను. ఇంటి పనుల్లో నేను చేయగలిగిన సాయం చేస్తాను. నన్ను నమ్ముతావు కదూ!" అతని మాటలు స్వచ్ఛంగా ఉన్నాయి.

"మీ మంచితనం గురించి నాకు తెలుసు. కాని ఆ మంచితనాన్ని మేల్ ఈగో అనే పలుచటి తెర కప్పేసింది. ఇప్పుడు ఆ తెర తొలగిపోయినందుకు సంతోషంగా ఉంది."

"ఇక నుండి బాధ్యతగల మంచి భర్తగా ప్రవర్తిస్తాను. బాధ్యతగల తండ్రిగా కూడా వ్యవహరిస్తాను. నాకు పిల్లలు కావాలి. నీలాగా బుద్ధిమంతులైన పిల్లలు కావాలి" అతని కళ్లలో రవ్వంత కొంటెదనం తొంగిచూసింది.

"అలాగే. ఈ మాట నేనే అడుగుదామనుకుంటున్నాను. ఈలోగా మీరే అడిగారు. ఇకనుండి ఫ్యామిలీ ప్లానింగ్ పిల్స్ వాడను."

"థాంక్యూ" గోరింటాకుతో ఎర్రగా పండిన ఆమె చేతులను ఇష్టంగా తన చేతుల్లోకి తీసుకున్నాడు.

మనసులోని భావాలను ఒకరితో ఒకరు పంచుకుని, అవగాహన పెంపొందించుకున్న తర్వాత ఇద్దరికీ ఎంతో రిలీఫ్‌గా అనిపించింది. ఆ రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత వారి తనువులు, హృదయాలు ఏకమై మధురమై సృష్టికార్యంలో నిమగ్నమయ్యాయి.

***

భాగస్వామిలోని దైవాన్ని అభినందించడం, గౌరవించడం లైంగిక బంధాన్ని పవిత్రం చేస్తుంది. భాగస్వామితో ఉన్నప్పుడు దైవంతో పాటుగా ఉన్నట్టు భావించడం లైంగిక శక్తిని అమృతమయం చేస్తుంది.

■